www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 11 ఆగస్టు 2023
5
తిరుపతి

అలిపిరి వద్ద గో సేవలో...

తిరుమల అన్నమయ్య భవన్‌లో విలేకరుల సమావేశంలో....

వేదపండితుల ఆశీర్వచనం

సామాన్యులకే ప్రాధాన్యత..!

టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షునిగా భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -తిరుమల

టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షునిగా భూమన కరుణాకర్‌రెడ్డి గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని గరుడాళ్వార్ సన్నిధిలో టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి భూమన కరుణాకర్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా వచ్చిన భూమనకు మహాద్వారం వద్ద ఈవో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం భూమన కరుణాకరరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత శ్రీ వకుళామాత, శ్రీ విమాన వేంకటేశ్వరస్వామి, సబేరా, శ్రీభాష్యకార్ల సన్నిధి, శ్రీ యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు . రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టీటీడీ ఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందించారు. అంతకు ముందు ఆయన తిరుపతిలోని శ్రీతాళ్లపాక గంగమ్మను దర్శించుకున్నారు. అలిపిరి లోని సప్త గోప్రదక్షిణ మందిరాన్ని దర్శించి గో పూజలో పాల్గొని పాదాల మండపంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆర్‌కె రోజా, అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జంగాలపల్లి శ్రీనివాసులు, జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సామాన్య భక్తులకే నా ప్రాధాన్యం : భూమన

సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం చేయించడానికే ప్రాధాన్యత ఇస్తానని, ధనవంతుల సేవలో తరించేవాడిని కాదని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ధనవంతులు, విఐపిలు దర్శనాల గురించి తాపత్రయపడితే స్వామివారి ఆశీస్సులు లభించవనే వాస్తవం గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా పదవీ ప్రమాణస్వీకారం చేసిన అనంతరం గురువారం ఆయన అన్నమయ్య భవనంలో మీడియాతో మాట్లాడారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి దయ, ఆశీస్సులతో ఊహించని విధంగా తనకు రెండవ సారి టీటీడీ చైర్మన్ గా పనిచేసే మహద్భాగ్యం దక్కిందన్నారు. ఇంతటి అదష్టం ఇచ్చిన స్వామివారికి, మరోసారి పనిచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. 2006 నుండి 2008 వరకు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా పని చేసిన సమయంలో ఒక వైపు సనాతన హిందూ ధర్మాన్ని దేశవ్యాప్తంగా విస్తత ప్రచారం చేస్తూనే, సామాన్య భక్తులకు అవసరమైన వసతుల కల్పనకు అనేక నిర్ణయాలు తీసుకుని అమలు చేశామన్నారు. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించినట్టు చెప్పారు.

ఎందరో ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారులు, కార్యనిర్వాహక అధికారులు, ఉద్యోగుల కషి, స్వామివారి పట్ల అచంచల భక్తి, విశ్వాసం తో పని చేసినందువల్ల టీటీడీలో మంచి వ్యవస్థ ఏర్పడిందన్నారు. దీన్ని మరింతగా ముందుకు తీసుకుని వెళ్ళి, సనాతన హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తంగా ప్రచారం చేయడంతోపాటు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేలా తమ ధర్మకర్తల మండలి పనిచేస్తుందన్నారు. గతంలో తాను చైర్మన్‌గా పనిచేసిన హయాంలో సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేలా ఆచరణలో చేసి చూపామన్నారు. స్వామివారి వైభవాన్ని ప్రజల హదయాల్లో తీర్చిదిద్దేలా వారిలో ఆధ్యాత్మిక వెలుగులు నింపుతామని చెప్పారు. హోదా, అధికారం, తాము ముఖ్యులమనే భావనతో దేవుడి దగ్గరికి వచ్చేవారిని ఆయన క్షణకాలమైనా చూడకపోతే ఉపయోగం లేదన్నారు. దేశవిదేశాల్లోని హిందువులందరినీ ఏకతాటిపైకి తెచ్చి హిందూ ధర్మాన్ని ప్రచారం చేసేలా టీటీడీ నాయకత్వం వహిస్తుందని చెప్పారు. తాను స్వామివారి సేవకులకు సేవకునిగా పనిచేస్తానని, అధికారం కోసం కాదని అన్నారు. స్వామివారిని భక్తుల దగ్గరికే తీసుకెళ్లి భక్తిప్రసాదం పంచుతామన్నారు.

గతంలో పాలకమండలి ఛైర్మన్‌గా పనిచేసిన కాలంలో దళిత గోవిందం పేరుతో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారితో పాటు శ్రీదేవి, భూదేవిని దళితవాడలకు తీసుకెళ్లి అక్కడే కల్యాణం నిర్వహించి వారికి స్వామివారి ఆశిస్సులు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. శ్రీనివాస కల్యాణాలు పెద్దఎత్తున నిర్వహించామని, ఉద్మడి ఆంధ్రప్రదేశ్‌లో 32వేలకు పైగా జంటలకు స్వామివారి సమక్షంలో కల్యాణమస్తు పేరిట పెళ్లిళ్లు చేశామన్నారు. దర్శనంతో సంబంధం లేకుండా కొండమీదకు వచ్చిన ప్రతి భక్తునికీ రెండు పూటలా కడుపు నిండా భోజనం చేసే అవకాశాన్ని కల్పించామన్నారు. నాలుగు మాడావీధుల్లో పాదరక్షలను నిషేధించామన్నారు. చంటిబిడ్డ తల్లులకు మహాద్వార దర్శనం కల్పించామన్నారు. పౌర్ణమి గరుడసేవ జరిపేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎస్వీబీసీ ఛానల్ ఏర్పాటు చేశామన్నారు. ఎస్వీ వేద విశ్వ విద్యాలయాన్ని ప్రారంభించామని, రాజంపేటలో 108 అడుగుల అన్నమయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయించామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అర్చక శిక్షణ ఇచ్చామన్నారు. టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇప్పించామన్నారు.

మీడియా సమావేశంలో శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మెన్ ఆఫ్ ప్లాటినం ఆవిష్కరణ

తిరుపతి సిటీ : ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ మెన్ ఆఫ్ ప్లాటినంను ఆవిష్కరించినట్లు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పురుషులు ఆత్మవిశ్వాసం, స్థిరత్వం, కరుణ, ధైర్యాన్ని కలిగి ఉండటమే కాదు తమ హదయాలకు దగ్గరగా నిలిచిన విలువలతో ముందుకు సాగుతుంటారు. ఈ లక్షణాలే తమ మార్గదర్శక శక్తిగా, వారు విజయానికి సంబంధించిన కొత్త కథనాన్ని రూపొందించారు. 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినం నుండి తయారు చేయబడింది. మెన్ ఆఫ్ ప్లాటినం ప్రపంచంలోకి అడుగు పెట్టండి, ఇక్కడ ప్రతి స్టేట్‌మెంట్ పీస్ అద్భుతమైన క్యారెక్టర్ అన్నారు. పురుషుల ప్లాటినం సరికొత్త హంగులతో, అందరికి ఆకర్షనీయమైన పద్ధతిలో రూపొందించారని, దీన్ని పురుషులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రెండో దశ రీసర్వే గడువులోపు పూర్తవ్వాలి

తిరుపతి టౌన్ : జిల్లాలో రెండో దశ రీసర్వే ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా చూడాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థజైన్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ సిసిఎల్‌ఎ కార్యాలయం నుంచి రీసర్వే, సర్వే రాళ్లు నాటే ప్రక్రియ, గ్రౌండ్ ట్రూతింగ్ తదితర అంశాలపై సిసిఎల్‌ఎ ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతిలో ఇన్‌ఛార్జి కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రెండవ దశ రీ సర్వే పక్రియలో భాగంగా 141 గ్రామాలకు గాను 80 గ్రామాలలో పూర్తయిందని, మిగిలిన గ్రామాలలో ఆగస్టు 31 వ తేదీ లోపు రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. మొదటి దశ సర్వే రాళ్లు నాటే ప్రక్రియ 69 గ్రామాలలో పూర్తయిందని, రెండవ దశలో సర్వే రాళ్లు నాటే ప్రక్రియకు సంబంధించి 229 గ్రామాలకు గాను 22 గ్రామాలలో పూర్తి కాగా మిగిలిన గ్రామాలలో నిర్దేశించిన గడువులోపు సర్వే రాళ్లు నాటే ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ప్రతిరోజూ గ్రామాలలో రోజుకు 4వేల హద్దురాళ్లు నాటేలా చూడాలని తెలిపారు. గ్రౌండ్ ట్రూతింగ్ 229 గ్రామాలకు గాను 197 గ్రామాలలో పూర్తి కాగా మిగిలిన గ్రామాల్లో త్వరితగతిన పూర్తి కావాలని అన్నారు.

18న 'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు, ఆప్కాస్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ స్థానిక రుయా హాస్పిటల్ ఆవరణలో 'చలో విజయవాడ' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గండికోట నాగవెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, అప్పటి వరకు సమాన పనికి - సమాన వేతనం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2, 2014 నాటికి 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులను మాత్రమే రెగ్యులరైజ్ చేస్తూ నిర్ణయించడం వలన అతి కొద్ది మంది మాత్రమే రెగ్యులరైజ్ అవుతారని, కావున 2022 డిసెంబర్ 31 నాటికి పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఆప్కాస్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు దాదాపు 22 వేల మంది ఉద్యోగులు నేషనల్ హెల్త్ మిషన్‌లో అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని అన్నారు. జెఎసి సెక్రటరీ లోకేష్‌బాబు, ఎస్.మెహిద్దిన్, మురళీధర్, దేవేంద్రవర్మ, కరుణశ్రీ, రాజయ్య పాల్గొన్నారు.

విద్యుత్ అనధికార కోతలపై ఆగ్రహం

నిడిగల్లు సబ్ స్టేషన్‌కు తాళం

ప్రజశక్తి - బాలాయపల్లి

ఓ పక్క ఉక్కపోతా... మరో పక్క దోమలతో జాగారం చేస్తూ నిద్ర లేక అవస్థలు పడాల్సిన పరిస్థితి బాలాయపల్లి మండలంలోని నిడిగల్లు గ్రామ సబ్ స్టేషన్ పరిదిలో నెలకొంది. ఊట్లపల్లి , పాపిరెడ్డి పల్లి, వడ్డీ సెంటర్, మా ఊరమ్మ సెంటర్, గాజులపల్లి, కలగందా ,కాట్రగుంట, నిడిగిల్లు రైల్వే స్టేషన్, సిద్ధగుంట, తాళ్లపల్లి ,పట్రపల్లి కొత్తూరు ,తిక్కవరం అరిగేపల్లి ,అరిగేపల్లి సెంటర్, వేణుగోపాలపురం, వెంకటగిరి రూరల్ మండలం పెట్లూరు 18 గ్రామాలకు విద్యుత్తు సక్రమంగా లేకపోవడంతో ఉక్కపోత తట్టుకోలేక గురువారం విద్యుత్ సబ్‌స్టేషన్‌కు తాళం వేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ బుదవారం సాయంత్రం 6 గంటలకు నిలిపి 8 గంటలకు ఇచ్చారని, మళ్లీ 9 గంటలకు విద్యుత్తు తీసి 12గంటల 30 నిమషాలకు ఇచ్చారన్నారు.

గురువారం తెల్లవారుజామున ఒంటి గంటకు నిలిపేశారు. దీంతో నిడిగల్లు గ్రామస్తులు తెల్లవారుజామున 5 గంటలకు వెళ్లి చూడడంతో సబ్ స్టేషన్ లో కరెంటు ఉంది. మిగతా 18 గ్రామాలకు కరెంటు లేదని, ఎందుకు నిలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనధికార కోతలపై మండిపడ్డారు.

రేపు 'శుద్ధ తిరుమల'ను విజయవంతం చేయాలి : జేఈవో

తిరుమల : టీటీడీ ఆధ్వర్యంలో రెండో విడతగా తిరుమల-తిరుపతి రెండు ఘాట్ రోడ్లు, నడకదారుల్లో ఆగస్టు 12వ తేదీ జరగనున్న శుద్ధ తిరుమల - సుందర తిరుమల కార్యక్రమాన్ని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని టీటీడీ జెఈవో సదా భార్గవి ఆదేశించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గహంలో గురువారం సాయంత్రం ఈ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో టీటీడీ విద్యాసంస్థల నుంచి 750 మంది విద్యార్థులు పాల్గొంటారని, ఒక్కో సెక్టార్లో 30 మంది చొప్పున 25 సెక్టార్లుగా విభజించామని చెప్పారు. ఒక్కో సెక్టార్‌లో ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి, ఇతర విద్యార్థులతోపాటు హెల్త్ వర్కర్, ఇంజినీరింగ్ మజ్దూరు, విజిలెన్స్ సెక్యూరిటీ గార్డ్, సెక్టోరియల్ ఆఫీసర్ ఉంటారని, సీనియర్ అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఉదయం 5.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని వివరించారు. ఇందుకు సంబంధించి రవాణ, శానిటరీ మెటీరియల్, క్యాటరింగ్, ప్రథమ చికిత్స కిట్లు, చెత్త సేకరణ, రోప్ లు, వైర్ లెస్ సెట్లు తదితర అంశాలపై జెఈవో సమీక్షించారు. సెక్టోరియల్ ఆఫీసర్లు పాటించాల్సిన విధివిధానాలపై తగిన సూచనలు చేశారు. డీఈఓ భాస్కర్ రెడ్డి, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, శ్రీ సుబ్రహ్మణ్యం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, అదనపు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ కుమార్, ఈఈలు మనోహర్, సురేంద్రనాథ్ రెడ్డి, ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

నేటి నుంచి క్రెడాయి ప్రాపర్టీ షో

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి నగరంలో పిఎల్ఆర్ కన్వర్షన్ హాల్లో క్రెడాయి ప్రాపర్టీ షో శుక్రవారం నుంచి ఆదివారం వరకు జరుగుతుందని ఆ సంస్థ చైర్మన్ వి. శ్రీనివాసులు, అధ్యక్షులు రాంప్రసాద్ తెలిపారు. గురువారం క్రెడాయి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఏడాదీ ఈ ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. అపార్ట్మెంట్లో డూప్లెక్స్ భవనాలు, విల్లాలు కొనుగోలు చేసేవారు ప్రాపర్టీ షోలో ఏర్పాటు చేసే స్టాల్స్ లో పరిశీలించి కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు. దీంతోపాటు మరిన్ని స్టాల్స్ లో హార్డ్వేర్ రంగంలో ఉన్న వస్తువుల ప్రదర్శన కూడా ఉంటుందన్నారు. తిరుపతి నగరంలో క్రీడాయి సంస్థ అనేక అపార్ట్మెంట్లో డూప్లెక్స్ భవనాలు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రాపర్టీ షోలో వివిధ జాతీయ బ్యాంకులు కూడా హాజరవుతాయని ఇల్లు కొనుగోలు చేసే వారికి రుణాలు కూడా

అందిస్తారని చెప్పారు. 11వ తేదీ ఉదయము టీటీడీ నూతన చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. వీరితో పాటు పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, తిరుపతికి చెందిన ఐఐటి విద్యార్థులు సాంకేతిక నిపుణులు హాజరవుతారు అన్నారు. తిరుపతి మాస్టర్ ప్లాన్ రోడ్లు రావడం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం పెంచుకునే అవకాశం ఉందన్నారు. క్రెడాయి సంస్థ అనేక భవనాలు నిర్మించి ప్రజలకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు ..తిరుపతి నగర ప్రజలు ఈ ప్రాపర్టీ షోను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంస్థ కార్యదర్శి రాజేష్ బాబు, కోశాధికారి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేషన్ నిధులు వృథా చేయొద్దు : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా డబుల్ డెక్కర్ బస్సులను కొని ఆర్టీసీ సంస్థకు అప్పగించాలని మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించడం సరైందికాదని, ఈ ప్రతిపాదన విరమించుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి టీ. సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా రెండు కోట్ల పైబడి ఖర్చు వెచ్చించి డబుల్ డెక్కర్ బస్సులు కొని ఆర్టీసీ సంస్థకి అద్దెకి ఇవ్వాలనుకోవడం మంచి నిర్ణయం కాదన్నారు. డబుల్ డెక్కర్ బస్సుల వల్ల తిరుపతిలో ఎటువంటి ప్రయోజనం ఉండదని, ఇప్పటికే తిరుపతిలో భక్తుల సౌకర్యాల కోసం, ప్రజల ప్రయోజనాల కోసం అనేక బస్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆర్టీసీ సంస్థ ద్వారా డబుల్ డెక్కర్ బస్సులు కొనే ప్రతిపాదనను ప్రభుత్వానికి సూచించవచ్చని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆర్టీసీ సంస్థ డబుల్ డెక్కర్ బస్సులు కొనే విధంగా చూడాలన్నారు. కాబట్టి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా బస్సులు కొనాలనే తీర్మానంపై పునరాలోచించుకోవాలని టి సుబ్రమణ్యం పేర్కొన్నారు.

నులిపురుగులను నులిమేస్తేనే ఆరోగ్యం

ప్రజాశక్తి - తిరుపతి సిటి, యంత్రాంగం

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ప్రభుత్వం చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డి.కె.బాలాజీ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బైరాగిపట్టెడ ఎం.జి.ఎం. హై స్కూల్ లో జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం (నేషనల్ డీ వార్మింగ్ డే) లో భాగంగా ఆరోగ్య వంతమైన పిల్లల కోసం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లలు నులిపురుగుల బారిన పడడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం, వారి ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయని, దీని వల్ల పోషకాహార లోపం ఏర్పడుతుందని, రక్తహీనత, ఆకలి లేకపోవడం, అలసట, కడుపునొప్పి, వికారం విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు. 1 నుండి 19 సంవత్సరాల పిల్లలు, కిశోర బాలలకు 400 ఎం.జి. మాత్రలు, 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర భోజనం చేసిన తరువాత



మింగించాలని తెలిపారు . జిల్లా లో అంగన్వాడీ కేంద్రాల పిల్లలు 97543, ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థులు 3,07,827 మంది, ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్మీడియట్ విద్యార్థులు 76,377 మంది, బడి బయట పిల్లలు (10-19 సం) 2865 మంది మొత్తం వెరసి 4,84,612 పిల్లలు ఉన్నారని వాళ్ళందరికీ డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీహరి, జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్, అడిషనల్ డి.ఎం.అండ్ హెచ్.ఓ అరుణసులోచన దేవి, డి ఐ ఓ శాంత కుమారి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ హరినాథ్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు. తిరుపతి పట్నాలువీధిలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శాంతకుమారి, ప్రధానోపాధ్యాయులు బి.మునిక్రిష్ణనాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. మెడికల్ ఆఫీసర్లు శ్వేత, వినోద్‌కుమార్, వైద్య సిబ్బంది మహాలక్ష్మి, సంపూర్ణ, మునిలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లులో... 3,933 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశికళ, డాక్టర్ తేజశ్విని, సిహెచ్ఓ శేషుకుమారి పాల్గొన్నారు. **పుత్తూరు టౌన్‌లో...** డాక్టర్ ఎఆర్ రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాల్గొన్నారు. **పిచ్చాటూరులో...** ఎలిమెంటరీ స్కూల్లో ఎంపిపి రేఖా హరిశ్చంద్రరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ హరిశ్చంద్రరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ గాయత్రి, మండల విద్యాశాఖాధికారి హేమమాలిని పాల్గొన్నారు. మొత్తం 5,856 మందిపిల్లలకు మాత్రలను అందించామని, మిగిలిన వారికి 17 లోపు ఇస్తామని తెలిపారు.

రేపు ఫ్యాప్టో నిరసన

తిరుపతి టౌన్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం, పాత పెన్షన్ పునరుద్ధరణ, చట్టబద్ధమైన 12వ పిఆర్సీ ఏర్పాటు, పెండింగ్ బకాయిల సాధన, జీవో 117 రద్దు తదితర డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆగస్టు 12వ తేదీ తిరుపతి ఆర్ డి ఓ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ చిరంజీవి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం తిరుపతిలోని యూటీఎఫ్ భవన్లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకొని విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే జీవో 117 ను ప్రవేశపెట్టి విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా మార్చివేశారని విమర్శించారు. పాఠశాల విలీనం పేరుతో 3,4,5 తరగతులను కిలోమీటర్ పరిధిలోని ఉన్నత పాఠశాలలకు తరలించి రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ప్రాథమిక పాఠశాలలను మూసివేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు బాలసుబ్రమణ్యం, మురళీకృష్ణ ,వెంకట ముని, లక్ష్మయ్య ,దండు రామచంద్రయ్య, సురేంద్ర, రవీంద్రయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో నేతల ఐక్యత

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

తిరుపతి యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో 50వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ నిర్మించిన ఉద్యమ నాయకులు పోరాట యోధులు దాచూరు రామిరెడ్డి, అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం లాంటి వారి ఆశయాలను కొనసాగిస్తూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా కార్యదర్శులు బండి మధుసూదన్ రెడ్డి, దండు రామచంద్రయ్య, నాయకులు పద్మజ, వరలక్ష్మి, ముని రామయ్య, హేమాద్రి బాబు తదితరులు పాల్గొన్నారు

పుత్తూరు టౌన్...యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఎంపి యుపి మెయిన్ స్కూల్లో తిరుపతి జిల్లా సహాధ్యక్షులు కందల శ్రీదేవి ఆధ్వర్యంలో

జరిగాయి. రాష్ట్ర నాయకులు ఎస్ఎస్ నాయుడు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.శేఖర్, సురేష్, నరేష్, కె.భాస్కర్, మునిరత్నం పాల్గొన్నారు.

గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - గూడూరు టౌన్

జి.డి.ఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు జి.డి.ఎస్.,పి.జె.సి.ఏ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని ప్రధాన పోస్ట్ ఆఫీస్ వద్ద ధర్నా గురువారం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే పోస్టల్ ఉద్యోగులకు 8 గంటల పని , పెన్షను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా సీనియర్ జి.డి.ఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీస్ కలిగిన ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ,ఆర్థిక ఉన్నతి కల్పించాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ , గ్రాట్యుటి 5 లక్షలకు పెంచాలన్నారు. ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలన్నారు. రెగ్యులర్ జి.డి ఎస్ లు సెలవు పెట్టినప్పుడు వర్క్ లోడ్ తో సంబంధం లేకుండా సబ్ స్టిట్యూట్ ను అనుమతించాలన్నారు. ఇకనైనా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని , లేని పక్షంలో దశల వారిగా పోరాటాలకు సిద్ధం అవ్వాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధాకష్ణ మూర్తి , శ్రీనివాసులు , సురేష్ , ప్రసాద్ , శారదా , పి.వి.ఎస్ నారాయణ రావు , ఉద్యోగులు , తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: బాల్య వివాహాలను నిరోధించాలని చిత్తూరు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కరుణకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ జూనియర్ కళాశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని..18 సంవత్సరాలు నిండిన తర్వాత బాలికలు వివాహం చేసుకోవాలన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రఘుపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలతను విజయవంతం చేయండి

పుత్తూరు టౌన్: సెప్టెంబర్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని చిత్తూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియల్ జడ్జి అధికారులు, న్యాయవాదులతో గురువారం సమావేశం నిర్వహించారు. అన్ని క్రిమినల్ కేసులను రాజీ చేసుకునేందుకు అందరూ చర్యలు తీసుకోవాలని కోరారు. మత్తు పదార్థాల విక్రయాలను కట్టడి చేయాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడంతో ప్రమాదాలకు దారితీస్తుందని.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దారు పరమేశ్వరస్వామి, ఎంపీడీవో ఇందిరమ్మ, ఎంఈవో తిరుమలరాజు, కమిషనర్ కేఎల్ఎం టండ్డి, సీఐలు, ఎస్సైలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

నిధులు దారి మళ్లింపు అభివృద్ధికి అవరోధం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గ్రామ పంచాయతీల అభివద్ధికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14, 15 ఆర్థిక సంఘాల నిధులు సుమారు రూ.8,629 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి గ్రామ అభివద్ధికి అవరోధాలు ఏర్పాటు చేసిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ ఓ ప్రకటనలో ఆరోపించారు. పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని పెద్దలు చెప్పిన మాటలను జగన్ సర్కార్ ఆ పల్లెల అభివద్ధికి కేటాయించిన నిధులను దారి మళ్లించిందని, దీంతో ఆయా గ్రామాల్లో సర్పంచులుగా ఎన్నికైన వారు అప్పులు చేసి అభివద్ధి కార్యక్రమాలను నిర్వహించాల్సి వస్తోందన్నారు. పంచాయతీల అభివద్ధికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులు మళ్లింపు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన పంచాయతీ ప్రథమ పౌరుడుగా గుర్తింపు పొందిన సర్పంచులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వాలంటీర్లకు కనీస గౌరవేతనంగా రూ.5 వేలు ఉన్న ఇస్తున్నారని, సర్పంచ్ గా ప్రజలచే ఎన్నుకోబడిన వారికి గౌరవ వేతనంగా రూ.3 వేలు కూడా ఇవ్వడం లేదన్నారు. పంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణలో కీలకమైన బ్లీచింగ్ పౌడర్ కొనే పరిస్థితుల్లో గ్రామపంచాయతీలు ఉన్నాయని, రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

అంగ్రూ పాలకమండలిలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-క్యాంపస్: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (అంగ్రూ) పాలకమండలి నియామకంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ప్రాధాన్యత లభించింది. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో 1980–84లో బీఎస్సీ (వ్యవసాయం), ప్లాంట్ ఫెథాలజీలో పిజి పూర్తి చేసిన పూర్వవిద్యార్థి డాక్టర్ బాసిరెడ్డి శ్రీనివాసులురెడ్డి వ్యవసాయ పరిశ్రమల విభాగంలో సభ్యత్వం లభించింది. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం దిగువ బురుజుపల్లెకు చెందిన వ్యవసాయ రంగ పారిశ్రామికవేత్త డాక్టర్ బాసిరెడ్డి శ్రీనివాసులురెడ్డి వ్యవసాయ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం తరపున కీలకంగా వ్యవహరిస్తారు. వ్యవసాయ కళాశాలలో పి.జి విద్య పూర్తి కాగానే ఇక్రిశాట్లో అపరాల విభాగంలో పరిశోధక సహాయకులుగా పనిచేసిన ఆయన ఉద్యోగం మాని 32 సంవత్సరాల పాటు విత్తనోత్పత్తి సంస్థల్లో పనిచేశారు. స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ప్రస్తుతం వివిధ విత్తనోత్పత్తి సంస్థలకు సలహాదారుగా పనిచేస్తున్నారు. అంగ్రూ పాలకమండలిలో అకడమిక్ కౌన్సిల్ సభ్యుల కోటాలో తిరుపతిలోని అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ పి.వి.సత్యగోపాల్ కు పాలకమండలిలో చోటు లభించింది. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం మత్తికాశాస్త్రం శాస్త్రవేత్త డాక్టర్ వెంకటరామ్ మునిరెడ్డి ప్రస్తుతం డిప్యూటేషన్లో పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేకాధికారిగా పనిచేస్తున్నారు. పాలకమండలిలో ప్రత్యేకాధికారికి సభ్యత్వం ఉండడంతో పాలకమండలిలో వెంకటరామ్ మునిరెడ్డి సభ్యులుగా పనిచేయనున్నారు. తిరుపతి నుంచి అంగ్రూ పాలకమండలి సభ్యులుగా ఎంపికైనవారికి అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

ఎ-బ్లాక్‌లో నీటి కోసం అవస్థలు

ప్రజాశక్తి - క్యాంపస్: స్థానిక తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ ఏ బ్లాక్ విద్యార్థులు గురువారం ఉదయం నుంచి నీటి సమస్యతో అనేక ఇబ్బందులు పడుతుంటే యూనివర్సిటీ అధికారులు మాత్రం చూసీచూడనట్లు ఉంటున్నారు. వాటర్ లేక స్నానాలు చేయలేక బయట పోలేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతుంటే ఉదయం వాటర్ ఆగిపోతే సాయంత్రం ఏడు గంటలకు ఒక టాంకర్ తో విద్యార్థులను బక్కెట్లు తెచ్చుకోమని పట్టారు. సమస్య పరిష్కారం కోసం శుక్రవారం ఏడీ బిల్డింగ్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

నమ్మి ఇచ్చారు..బాధ్యగా పనిచేస్తా

ప్రజాశక్తి-బాలాయపల్లి: బాలాయపల్లి పీఏసీఎస్ అధ్యక్షత పదవి నమ్మి ఇచ్చారు.. బాధ్యతగా పనిచేస్తామని పల్లంటి రాంబాబు అన్నారు. గురువారం తిరుపతి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ అధ్యక్షులు పల్లంటి రాంబాబు మాట్లాడుతూ సొసైటీతో రైతులకు పంట రుణాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు అందించేందుకు కషి చేస్తామన్నారు. రైతులు పండించిన పంటలను సొసైటీ ద్వారా విక్రయించుకునేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో జయంపు పీఏసీఎస్ అధ్యక్షులు వెందోటి కార్తీక్‌రెడ్డి, వేమూరు వెంకటరమణారెడ్డి, పాకుపూడి సర్పంచ్ మల్లెమాల గోపికష్ణారెడ్డి, వెందోటి హరికష్ణారెడ్డి, గుండుబోయిన గోపాలయ్య, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలీసింగ్ అర్థం మార్చేసిన జగనన్న

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : రాష్ట్రంలో వైసిపి అధికారాన్ని చేపట్టిన నాటి నుంచి అరాచక సిద్ధాంతంతో ముందుకు వెళుతూ చట్టప్రకారం విధులు నిర్వహించాల్సిన పోలీసులను తన చెప్పు చేతుల్లో పెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలీసింగ్ భావాన్ని మార్చేశాడని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు విమర్శించారు. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన అంగళ్లు మీదుగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గారు చిత్తూరు వెళ్తుండగా, అంగళ్లు ప్రాంతంలో చంద్రబాబు గారిపై వైసీపీ అల్లరి మూకలు దాడులకు దిగుతుంటే చోద్యం చూసిన పోలీసులపై ఎవరు కేసులు పెట్టాలని ఉమేష్ ప్రశ్నించారు. దొంగే దొంగా దొంగా అని అరచినట్లు చంద్రబాబు నాయుడు పైన, టీడీపీ కార్యకర్త లపై దాడులకు ప్రణాళికలు రచించుకొని, దౌర్జన్యాలకు దిగిన వైసిపి నాయకులను వదిలి పెట్టి, బాధితుల పైనే కేసులు పెట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసుల పనితీరుకు రాజ్యాంగం సిగ్గుతో తలదించుకుంటోందని ఉమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ పీనల్ కోడ్ అర్థాన్ని సమూలంగా మార్చివేసే విధంగా నేడు అన్నమయ్య, చిత్తూరు జిల్లా పోలీసు యంత్రాంగం చంద్రబాబు, ఇతరులపై తీవ్రమైన అభియోగాలతో కేసులు నమోదు చేయడం అత్యంత హేయమైన చర్య అని ఉమేష్ ఆరోపించారు. నెమళ్ళూరు బుజ్జి, షేక్ జిలానీ, మునిరాజా యాదవ్, చింతగింజల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టుబోర్డుపై అభాండాలేయొద్దు : అంజూరు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఎలాంటి అవినీతి జరగడంలేదనీ, ఆలయ ధర్మకర్తల మండలిపై టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి అభాండాలు వేయడం మానుకోవాలని ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు సూచించారు. తమది డమ్మీ ధర్మకర్తల మండలి కాదనీ, ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల ప్రాచుర్యాన్ని నలుదిశలా చాటుతున్నట్లు స్పష్టం చేశారు. ట్రస్ట్ బోర్డుపై సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక ఆలయ పరిపాలనా భవనంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఆలయం నుంచి ఎలాంటి లబ్ధి చేకూరడం లేదన్నారు. ఎమ్మెల్యే సైతం ఒక భక్తుడిలా ఆలయానికి వస్తున్నారే తప్పా, పైసా కూడా ఆశించడం లేదని వివరించారు. రాజకీయ లబ్ధి కోసం మన క్షేత్ర ఔన్నత్యాన్ని దెబ్బ తీసేలా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తమరి స్వగ్రామంలో పురాణ ప్రసిద్ధమైన శ్రీ నీలకంఠేశ్వరాలయంలో మహా కుంబాభిషేకం చేసి 30 ఏళ్లు అయినా టిడిపి హయాంలో పట్టించుకోలేదని, నేడు ఆలయాన్ని 40 లక్షలతో ఆధునికరించి మహా కుంభాభిషేకం చేస్తున్న విషయం సుధీర్ రెడ్డి గుర్తించాలన్నారు. ఆలయ ఈవో సిసి హరి షాడో పెత్తనంపై ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్తామని అన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు మున్నా రాయల్, కొండూరు సునీత, రమాప్రభ, పసల సుమతి పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో కార్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో టీచింగ్ లెర్నింగ్ టూల్స్ అండ్ పప్పెట్రీ అండ్ అంశంపై కార్యశాలను హ్యూమానిటీస్ బ్లాక్ సెమినార్ హాల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ హ్యూమానిటీస్ అండ్ మేనేజ్మెంట్ ఆచార్య కే .అనురాధ పాల్గొని టీచింగ్ లెర్నింగ్ టూల్స్ అండ్ పప్పెట్రీ యొక్క ప్రాముఖ్యతను ట్రైనీ టీచర్స్ కు వివరించారు. విద్యావిభాగం అధిపతి ఆచార్య టీ.జీ అముదవల్లి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు స్వీయ అనుభవంతో నేర్చుకున్న విషయాలు పాఠశాలల్లోని విద్యార్థులకు వారి అవసరాలకు అనుగుణంగా బోధన సామాగ్రిని తయారు చేసుకోవడానికి ఉపయోగపడుతుందని తెటలిపారు. కార్యక్రమంలో విద్యా విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ జి సునీత బాయి, ప్రొఫెసర్ పి.రేణుక, డాక్టర్ వి .మాధవి, డాక్టర్ టి .శిరీష, డాక్టర్ ఇన్ .అనురాధ, డాక్టర్. సి.హెచ్ బేబి ప్రసూన, డాక్టర్ వై అనిత, పరిశోధక విద్యార్థులు, బి.ఎడ్, బిఎడ్ స్పెషల్ విద్యార్థులు పాల్గొన్నారు.

'అరణియార్' బృందావనం పనుల పరిశీలన

ప్రజాశక్తి - పిచ్చాటూరు

అరణియార్ ప్రాజెక్టులో బృందావనం నిర్మాణపనులను పూర్తి చేసి బోట్లు ఏర్పాటు చేస్తామని ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం తెలిపారు. కోటి 83 లక్షల నిధులు బృందావన్ గార్డెన్, లైట్‌హౌస్, బోట్లు నిర్మాణం కోసం తుడా ఛైర్మన్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సహాయంతో మంజూరయ్యాయని తెలిపారు. తిరుపతి జిల్లాలో ఎక్కువగా నీటి నిల్వ సామర్థ్యం కలిగిన ప్రాజెక్టుల్లో ఒకప్పుడు బోట్లు ఉండేవని, కాలక్రమేణా ఆగిపోయాయన్నారు. గురువారం తుడ వైస్‌ఛైర్మన్ హరిక్రిష్ణ, ఇరిగేషన్ ఇఇ మదన్‌గోపాల్‌రాజుతో కలిసి ప్రాజెక్టులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. హరిక్రిష్ణ మాట్లాడుతూ సత్యవేడు ఎంఎల్ఎ ఆదిమూలం పట్టుదలతో అరణియార్ ప్రాజెక్టుకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు పిల్లలకు పార్కులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో రత్నాకర్‌రెడ్డి, ఎఇలు శివబాల, లోకేష్, రేఖ పాల్గొన్నారు.

18న చలో విజయవాడ జయప్రదం చేయండి

ప్రజాశక్తి-క్యాంపస్: నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు, ఆప్కాస్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ స్థానిక రుయా హాస్పిటల్ ఆవరణలో చలో విజయవాడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ గండికోట నాగవెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, అప్పటి వరకు సమాన పనికి – సమాన వేతనం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ మొహిద్దిన్, రుయా హాస్పిటల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు మురళీధర్, దేవేంద్రవర్మ, కరుణశ్రీ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తి పనులకు సాకారమందించాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అనాదిగా కుమ్మర కుల వృత్తులు అయిన బంకమట్టి పాత్రలు, బొమ్మల తయారీకి అవసరమైన మట్టిని వివిధ ప్రాంతాల నుండి సేకరించే క్రమంలో చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం, రామాపురం చెరువులో బంకమట్టిని తీసుకోనివ్వకుండా అక్కడి స్థానికులు అడ్డుపడ్డారని, వెంటనే కుమ్మరుల అభివద్ధి సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఉన్నతాధికారులను కలిసి సమస్యను కుమ్మరుల అభివద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొన్నా రవికుమార్ తో కలిసి పరిష్కరించగలిగామని తిరుపతి పార్లమెంట్ టిడిపి శాలివాహన సాధికార సమితి అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ తెలిపారు.

శ్మశానానికి దారి చూపాలని గిరిజనుల నిరసన

సూళ్లూరుపేట : పురపాలక పరిధిలోని మన్నారు పోలూరు పెద్ద గిరిజన కాలనీవాసులు శ్మశానానికి దారి కావాలంటూ గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. శ్మశానానికి వాడుకుంటున్న స్థలాన్ని కొంతమంది అడ్డుకోవడమే కాకుండా మృతదేహాలను పూడ్చరాదంటూ వివాదాలు చేస్తున్నారన్నారు. తహశీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. విచారణ చేపట్టి న్యాయం చేస్తానని తహశీల్దార్ కన్నంబాకం రవికుమార్ హామీ ఇచ్చారు.

'షార్'లో ఆక్రమణల తొలగింపు ప్రారంభం

ప్రజాశక్తి - సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలోని షార్ పరిధిలో ఉన్న రోడ్లలో ఆక్రమణలను తొలగించే పనిని గురువారం నుండి మొదలు పెట్టారు. పులికాట్ నగర్ నుండి వై జంక్షన్ వరకు, అక్కడి నుండి షార్ బస్టాండ్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు రోడ్‌కు ఇరువైపులా ఆక్రమించి ఉన్న కట్టడాలను, ప్లాటుఫారంలను, టాపులను, అధికారులు జెసిబిల సహాయంతో పగలకొట్టి తొలగిస్తున్నారు. అలాగే ఆక్రమిత స్థలాలలో తోపుడు బండ్ల పై వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా వారి బండ్లను తొలగించారు. ముందుగా నోటీసులు జారీ చేసి సమయం పూర్తి కాగానే ఆక్రమణలు తొలగించడం జరుగుతుందని షార్ అధికారులు తెలిపారు. ఆక్రమణల తొలగింపు పనులను షార్ కంట్రోలర్ శ్రీనివాసులు రెడ్డి పరిశీలించారు. షార్ అధికారులతో పాటు మునిసిపల్ అధికారులు, పోలీస్, సిఐఎస్ఎఫ్ పోలీసులు పర్యవేక్షణలో ఈ ఆక్రమణల తొలగింపు జరుగుతోంది.

32 ఎర్రచందనం దుంగల స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచలం అటవీ ప్రాంత పరిధిలోని అన్నమయ్య జిల్లా సానిపాయ రేంజిలో రెండు వేర్వేరు కేసుల్లో 32 ఎర్రచందనం దుంగలు, కారు, ఒక మోటారుసైకిల్ ను స్వాధీనం చేసుకున్నామని టాస్క్ ఫోర్స్ డీఎస్పీ చెంచుబాబు తెలిపారు. గురువారం ఈ కేసులకు సంబంధించిన వివరాలను టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో డిఎస్పి చెంచుబాబు వివరించారు.

విద్యార్థులు మంచి పేరు తీసుకురావాలి

తిరుపతి టౌన్ : విద్యార్థులు మంచి పేరు తీసుకురావాలని ఎంజిఎం మున్సిపల్ హైస్కూల్ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం పేరెంట్స్ టీచర్ సమావేశం ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బి.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఫార్మేట్ అసెస్మెంట్ వన్‌లో వచ్చిన విద్యార్థుల మార్కులు, వారి ప్రగతిని గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కె.రవికుమార్, ఎం.మునిశారద, వై.హేమాద్రిబాబు, కదిరి రవి, భాస్కర్ పాల్గొన్నారు.

ఢిల్లీకి చంద్రగిరి మట్టి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నాదేశం– నా భూమి కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం తనపల్లిలో అమర వీరులను స్మరించుకుంటూ నేలతల్లికి వందనం చేసి ఆ గ్రామ మట్టిని తీసి ఢిల్లీకి పంపేందుకు భద్రపరచారు. సర్పంచులు కె.సునీతారెడ్డి, పద్మనాభరెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంకట నారాయణ, సెట్విన్ సీఈవో మురళీకష్ణ, ఏపీడీ పద్మలత, ఏపీవో మమతారాణి, టెక్నికల్ అసిస్టెంట్ చలపతి, హరి, రాంబాబు, ఫీల్డ్ సిబ్బంది కూలీలు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసమే దిశా యాప్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్.డాక్టర్. డి.ఉమాదేవి దిశా యాప్ పై అవగాహన కార్యక్రమాన్ని హరిపురం కాలనీ, పేరూరులోని స్వయం సహాయక సంఘం మహిళలకు గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళల భద్రతకై మన ప్రభుత్వం దిశా యాప్ ను రూపొందించారని మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, నేరాలు రూపుమాపేల మహిళల భద్రతకు భరోసా ఇచ్చింది ఈ దిశ యాప్ అని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు సీసీ తిరుపాల్, వెలుగు సిబ్బంది, మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్. డాక్టర్.ఎం.ఇంద్రాణి, మహిళలు పాల్గొన్నారు.

నవోదయ దరఖాస్తులు 17 వరకు పొడిగింపు

ప్రజాశక్తి-క్యాంపస్: జవహర్ నవోదయ విద్యాలయలో ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు సంబంధించిన దరఖాస్తులు సమర్పించడానికి ఈనెల 17 వరకు పొడగించినట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.విశ్వ నాథ్ రెడ్డి తెలిపారు. వివరాలకు 8688888802 / 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎమరాల్డ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని నరసింహ తీర్థం మార్గంలో గల ఎమరాల్డ్స్ విద్యార్థులు గురువారం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ విడుదల చేసిన ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని విద్యాసంస్థల డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ తెలిపారు. ఈ ఫలితాల్లో ఫౌండేషన్ కోర్సులో 86.37 శాతం ఉత్తీర్ణత సాధించారని, అభిజిత్ కుమార్ రెడ్డి 356, ఎం. వెంకట్ యాదవ్ 352, జె.శిరి 342, డి.హేమాద్రి 340, ఎస్.ఎం గాయత్రీ 308, ఎం. దిలీప్ 304, ఎస్.జోషిత రెడ్డి 302, ఆర్. యశ్వంత్ 300 మార్కులను సాధించి టాపర్లుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా టాపర్లుగా నిలిచిన విద్యార్థులను, అధ్యాపక బందాన్ని విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు.

రంగనాథన్ కృషి అమోఘం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని గ్రంథాలయ, సమాచార శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 131వ గ్రంథాలయ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆచార్య కె. సురేంద్రబాబు పాల్గొని మాట్లాడుతూ యస్ఆర్. రంగనాథన్ గ్రంథాలయ రంగానికి చేసిన కషి గురించి వివరించి, గ్రంథాలయ శాస్త్ర రెండవ సంవత్సర విద్యార్థులకు ఇంటర్న్ షిప్, అప్రెంటీస్ షిప్ ఆవశ్యకత గురించి వివరించారు. డా.కె. కుమార్ గ్రంథాలయ శాస్త్రంలోని పంచ సూత్రాలు, సాంకేతికత, ఆచరణాత్మక జ్ఞానం వివరించారు. డా.ఎం.ఆర్. చంద్రన్, డా.సాధు రంగనాథం, బి. వీణకుమారి, సుధాకర్, ఎం.కిషోర్ బాబు, ఎ.జె.మాధురి, ఎం.స్వర్ణలత, గ్రంథపాలకులు, విద్యార్థులు, పరిశోధకులు, గ్రంథాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి

టెండరు నోటీసు నెం.04/డి.యమ్/2023-24 తేది: 10.08.2023

టెండర్ నోటీసు

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి సాంకేతిక విభాగము నందు **1(ఒక) పనికి గాను కంప్యూటర్లకు కాట్రిజ్ సప్లయర్** గాను రిజిస్టరు కంప్యూటర్ సేల్స్ మరియు సర్వీస్ ఏజెన్సీల నుండి ఉపాధ్యక్షులు, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి వారు సీల్డు టెండర్లు కోరుచున్నారు. దరఖాస్తుదారులు టెండరు ప్రకటన యొక్క పూర్తి వివరములకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, తుడ, తిరుపతి వారిని సంప్రదించవలెను.

సం/- **యస్.హరికృష్ణ,** యం.ఏ, యం.ఫిల్, ఉపాధ్యక్షులు, తుడా, తిరుపతి

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ : రాజంపేట

I.P.NO. 8/2009

సింగిరి గంగాధర తండ్రి సుబ్బరామయ్య, బాలా నగర్, రైల్వే కోడూరు టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా.

...Petitioner

వర్సెస్

42. యన్ వి. ప్రసాద్, శాంతీ థియేటర్, తిరుపతి , తిరుపతి డిస్ట్రిక్ట్.

...Respondent No.42

పైన తెలిపిన పిటిషనరు తనను ఇన్సాల్వెంట్‌గా తీర్మానించమని పై కోర్టులో పై కేసులో రెస్పాండెంట్ అయిన మీపై పైన తెలిపిన ఐ.పి దాఖలు చేసి ఉన్నాడు మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టులో 18-09-2023 తేదీన ఉదయం 10:30 నిమిషములకు స్వయంగా గాని లాయర్ ద్వారా గాని హాజరై మనవి చేసుకోవలెను లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//

జి.సురేంద్ర

అడ్వకేట్, రాజంపేట.

IN THE COURT OF THE ADDITINAL JUNIOR CIVIL JUDGE CUM JFCM :: PUTTUR

O.S. No. 204/ 2022

BETWEEN:-

S.R. Nagappa ..... Plaintiff

And:-

V.C. Kuppaiah & others .....Defendants

SUMMONS AND NOTICES TO DEFENDANTS 1& 3

To

D1). V.C. Kuppaiah, S/o V. Chinna Munaswamy Chetty, Narayanavanam Village & Mandal, Tirupati District.

D3). P.R. Kumar,S/o Late P.A . Raja, D.No. 12/369, B.C. Colony, Near Renukamma Temple, Narayanavanam Village & Mandal, Tirupati District.

Sirs,

Please take Summons and notices that the plaintiff filed the above suit against you and others for declaration and others reliefs and also filed I.A. No. 1889/2022 for grant of temporary injunction in respect of the suit schedule property. The said suit and I.A. was posted on 05-09-2023 for your appearance in the above suit and I.A. If you have got any objections you may appear on 05-09-2023 at 10.30 A.M either in person or through your counsel and file your objections. In the event of failure, the matter will be decided exparte. Hg. date : 05-09-2023.

Sri K. Purushotham, M.A., B.L.,
Advocate for Plaintiff.

In the Court of the Xth Addi. District Judge: Tirupati

I.A.No. 418 of 2018

O.S. No. 46 of 2018

Betwee:

Dr. P.Vani ...Petitioner/Plaintiff

And

Smt. B.Lakshmi Kanthamma (died) & Others ...Respondents/Defendants

I.A. Notice to Respondents No.6 and No.7

To

D6) Smt. K.Sathya Rekha W/o K.Gopala Krishna D/o late B.Lakshmi Kanthamma.

D7) Smt. Latha W/o Kannayya D/o Late B.Lakshmi Kanthamma

Both are Residing at D.No. 4-1-33B, Patnool Street, Tirupati Town, Tirupati District.

Petitioner/Plaintiff filed a Suit against theRespondents/Defendants for Declaration of tille and permanent Injection of the Suit Schedule property the Petitioner/plaintiff has taken steps to serve notice to Respondent No.6 and No.7 to attend before the Hon'ble court on 28.08.2023 at 10.30 A.M. either directly or through your councel failling which the matter will be decided exparte.

Schedule: Chittoor Disttrict - Tirupati Subdistrict, Tirupati Rural Mandal No.49 Avilala Village Accounts, S.No.325/8, 326/4, 326/3 Sri Bapuji Cooperative. House Building Society, plot No.10 along with site on the Southern side etc bounded on **East:** 20 feet Road, **South:** Lands of Others, **West:** Site of Society, **North:** Plot No.9. Measuring East-West 60 feet mts (18.300), North-South on the Eastern side 61 feet mts (18.605) North-South on the western side 55 feet mts (16.775) Ad measuring Sq.ft 3480 or Sq.yrds 386.6 Along with compound wall and a shed.

Hearing Date: 28.08.2023

N.MANOHAR, M.A., B.L.,
Advocate, Tirupati

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PUTTUR

E.P.NO. 1/2022,

O.S. No. 417/ 2015

BETWEEN:-

S. Ramaswamy Reddy .....Decree holder

And:-

K. Rajamma .....Judgement debtor

NOTICE TO JUDGEMENT DEBTOR

To

K. Rajamma,
W/o Late K. Narasimha reddy,
D.No. 3884, Tharakarama Nagar,
18th Street,
Karakambadi,
Tirupati Town & District.

Madam,

Please take notice theat decree holder filed the above E.P. against you for recovery of the E.P. amount under order 21 Rule 64 and 66 of C.P.C. The said E.P is posted to 12-09-2023 for your appearance. If you have got any objections may appear on 12-09-2023 at 10.30 A.M either in person or throughyour counsel and file your objections. In the event of failure, the matter will be decided exparte.

Hg. date : 12-09-2023.

Sri. K. Purushotham, M.A., B.L.,
Advocate for Decree holder,
Puttur.

PUBLI NOTICE
DOCUMENT MISSING

On behalf of my client Mr. Alam Venkata subbarao S/o Alam Panduranga Rao, Hindu, aged about 55 years, Residing at H.No: G8, Srinivasa Towers, Tirumala Reddy Nagar, Mangalam Road, Opp. to D-MART, Tirupati-517501, being the absolute owner of the below mentioned properties, hereby giving the following notice.

That on 30.05.2023 at about 11.30 a.m. my client was travelling near S.V. University, Tirupati by his Vehicle, unfortunately, the below mentioned original document have fell down from the vehicle and the same are not traceable. If anybody is in possession of the original documents relating to the said property they are requested to hand over the same at my client's address.

Particulars of Documents:1. Property being vacant land bearing Plot No.07, comprised in Survey Nos.230, Cherlopalli Village, Chandragiri Mandal, Tirupati District covered under Chandragiri sub-registrar, admeasuring 266.6 Sq.yds, purchased under Sale Deed dt:19.02.2021, registered as Document No.250/2021 at the Office of the Sub-Registrar, Chandragiri. 2. Property being Flat in Survey Nos. 232/1 & 232/2, Cherlopalli Village, Chandragiri Mandal, Tirupati District covered under Chandragiri Sub-registrar, admeasuring 556.66 Sq.yds in this Flat No. 12 an extent of 29.29 Sq.yds purchased under Sale Deed dt:28-09-2000, registered as Document No.1227/2000, at the Office of the Sub-Registrar, Chandragiri.

ADDRESS:

D.L.R.BALAKRISHNA SATHYAM.,M.L.,V.K. SARATHBABU, M.B.A., B.L., C.H.V.B. MURALIKRISHNA, LL.B., ADVOCATES, TIRUPATI.D.No.13-5-558, TATA Nagar, TIRUPATI, PH.No: 0877-2222767MR. ALAM VENKATASUBBA RAO, S/O.ALAM PANDURANGARAO, RESIDING AT H. NO: G8, SRINIVASA TOWERS, TIRUMALA REDDY NAGAR, MANGALAM ROAD, OPP. To D-MART, TIRUPATI-517501, CELL NO :9032019577